క్లుప్తంగా

సురక్ష దివస్‌ను విజయవంతం చేయాలి

నాగార్జునసాగర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సురక్షదివస్ కార్యక్రమంలో పెద్దవూర, తిరుమలగిరి మండలాల నుంచి ఉత్సాహవంతులైన విద్యావంతులు, ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ సీఐ బీసన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అవతరణ అనంతరం పోలీస్ శాఖలో వచ్చిన మార్పులు పోలీస్ శాఖ సాధించిన అభివృద్ధిని వివరించే స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలగిరి(సాగర్)మండలకేంద్రం నుంచి నాలుగు బస్సులు, పెద్దవూర నుంచి రెండు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం మూడుగంటలకు బస్సుల వద్దకు చేరుకోవాలని సూచించారు. సాయంత్రం ఐదుగంటలకు ప్రోగ్రాం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ, ఏఓ

కొండమల్లేపల్లి : ఫర్టిలైజర్ దుకాణదారులు నకిలీ విత్తనాలు విక్రయించినా, అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించినా చట్టరీత్య చర్యలు ఉంటాయని ఎస్‌ఐ వీరబాబు తెలిపారు. శనివారం వ్యవసాయ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫర్టిలైజర్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అనుమతుల మేరకు విత్తనాలను విక్రయించాలని, రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొనుగోళ్లపై రశీదు ఇవ్వాలని, అనుమతి ఉన్న విత్తనాలు, ఎరువులనే విక్రయించాలని సూచించారు. ఈ సమావేశంలో ఫర్టిలైజర్ దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

'దోస్త్' హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

దేవరకొండ : స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపిచంద్ మాట్లాడుతూ దోస్త్ అడ్మిషన్ ప్రక్రియలో సాయం అవసరమైన విద్యార్థులు నల్లగొండలో ఉన్న హెల్ప్‌లైన్ సెంటర్‌కు వెళ్లాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి దేవరకొండలో దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొత్త అఖిల్, ఈశ్వర్, హేమసుందర్, విజయ్, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ పొంది మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శనివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేరకొండ ప్రాంత క్రీడాకారులు, విద్యార్థులకు అసోసియేషన్ అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ, కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు రాపోలు నిరంజన్, తౌఫిక్, రమేష్, శ్రీను, వెంకటేష్, జగన్ పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు



మంటలను ఆర్పుతున్న ఎస్‌ఐ శ్రీను

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామంలో శనివారం ప్రమాదం తప్పింది. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పొలాల్లోని వరికొయలకు నిప్పంటించడంతో పెద్ద ఎత్తున మంటలు అంటుకున్నాయి. మంటలు 30 ఎకరాలకు అంటుకోగా గ్రామ శివారులోని ఇళ్ల వద్దకు మంటలు చేరుకోగా గ్రామస్తులు ఆందోళన చెందారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించగా తహసీల్దార్ వెంకటేశం, ఎస్‌ఐ శ్రీనులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి ఫైర్ ఇంజన్‌ను రప్పించి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

పండుగలా రైతు దినోత్సవం



గుర్రంపోడు : రైతుదినోత్సవ ర్యాలీలో ఎద్దుల బండ్లు, గంగిరెద్దుల ప్రదర్శన



డిండి: ఎడ్ల బండ్లతో ర్యాలీగా వెళ్తున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మదనాపురం, మల్లారెడ్డిపల్లి, వింజమూరు గ్రామాల్లో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీపీ భవాని, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, రవి, రుద్రమ్మదేవి, రవీందర్, చాంద్‌పాషా, శ్రీశైలం, శ్రీను, తిరుపతయ్య పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలో రైతు దినోత్సవాన్ని శనివారం పండగలా నిర్వహించారు. మండలంలోని కన్నెకల్, మాడ్గులపల్లి, చిరుమర్తి క్లస్టర్ రైతువేదికలో రైతు దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.మోసిన్‌అలీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. శనివారం అడవిదేవులపల్లి, మొల్కచర్ల గ్రామాల్లోని రైతు వేదికల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సూర్యనాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనునాయక్, మండల తహసీల్దార్ దేశ్యానాయక్, ఏఓ అర్చన, ఏఈఓ నరేష్, మహేష్, సర్పంచ్‌లు ఎంపీటీసీ కాంతి కృష్ణకాంత్ ఉన్నారు.

పెద్దవూర : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పెద్దవూర, తుంగతుర్తి, పర్వేదుల, పులిచర్ల, కొత్తలూరు క్లస్టర్‌లలోని రైతు వేదికలలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ రైతులను స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయకుమారి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు లింగయ్య, విష్ణుప్రియాసైదులు, మల్లారెడ్డి, కొండయ్య, సైదమ్మనాగయ్య, హాలియమ్మరామాంజి, శంకర్‌నాయక్, ఏఈఓలు మహేశ్వరి, రాము, సితార, తనూజ పాల్గొన్నా రు.

నిడమనూరు : మండలంలోని రైతుల వేదికల్లో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ బొల్లం జయమ్మ మాట్లాడారు. మండలంలోని వివిధ రైతు వేదిల్లో నిర్వహించిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ నాయక్, ఎఓ మునికృష్ణయ్య, సర్పంచ్ పుష్పలత, డీసీసీబీ డైరెక్టర్ అంజయ్య, రవి, మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి మాట్లాడారు. అలాగే కొల్ ముంతలపహాడ్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో సర్పంచ్ రవినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, లింగంయాదవ్, యాదయ్య, రమేశ్‌నాయక్ ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగడీపేట ఎక్స్ రోడ్, ఘనపురం, గుడిపల్లి, వద్దిపట్లలో గల రైతువేదికలలో రైతులతో ర్యాలీ నిర్వహించి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రయంలో ఎంపీపీ ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఏఓ పాండు, సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

డిండి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు చెర్కుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, జెడ్పీటీసీ దేవేందర్‌రావు, తహసీల్దార్ చంద్రశేఖర్, పీఏసీఎస్ చెర్మన్ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : రైతు దినోత్సవ వేడుకలను మండలకేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అలాగే రైతులందరూ సహభంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఆమలూరు సర్పంచ్ బాలమల్లయ్య, కుర్మారెడ్డి, ముత్యాలు ఉన్నారు.



చింతపల్లిలో ట్రాక్టర్ నడుపుతున్న జెడ్పీటీసీ



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ



నిడమనూరు : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వ్యవసాయంలో దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే నోముల భగత్



హాలియాలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిశానిర్దేశం చేస్తోందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం అనుముల మండలంలోని కొత్తపల్లి క్లస్టర్‌లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే భగత్ ట్రాక్టర్ నడుపుతూ రైతులతో కలిసి ర్యాలీగా కొత్తపల్లి రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తాతో కలిసి రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్తమ రైతులను ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. అదే విధంగా మండలంలోని ముక్కమాల రైతు సభలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనుముల క్లస్టర్‌లో మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, తహసీల్దార్ మంగ, పాల్గొన్నారు. చల్మారెడ్డిగూడెం క్లస్టర్‌లో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రావుల చిన భిక్షం యాదవ్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, సర్పంచ్‌లు స్వాతి, విజయ్, వెంకట్‌రెడ్డి, రాములు, నరేందర్‌రావు, నారాయణరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, ఏఓ సంతోషి, కౌన్సిలర్లు, రైతులు పాల్గొన్నారు.

పెద్దవూర : రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెడుతూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడిగా మారరని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పర్వేదుల గ్రామంలో అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిలతో కలిసి రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. 2014 కంటే ముందు రైతులు ఇబ్బందులు పడ్డారని, స్వరాష్ట్రంలో కేసీఆర్ నాయత్వంలో రైతులు రాజులుగా ఎదిగారన్నారు. నెలరోజుల ముందు వ్యవసాయ సీజన్ ప్రారంభించాలని తీర్మానం చేశారు. అంతకముందు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ట్రాక్టర్లతోర్యాలీతో రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ సురిగి సైదులు, ఏఓ సందీప్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, సర్పంచ్‌లు దండ మనోహర్‌రెడ్డి, చంద్యానాయక్, బషీర్, బీనా, మెండె విష్ణుప్రియాసైదులు, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో ప్రగతిని గమనించాలి



త్రిపురారంలో ఉత్తమ రైతును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి

త్రిపురారం : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన ప్రగతిని ప్రజలందరూ గమనించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజూ మండలంలోని పెద్దదేవులపల్లి, త్రిపురారం, నీలాయిగూడెం, దుగ్గెపల్లి వ్యవసాయ క్లస్టర్లలో నిర్వహించిన రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. త్రిపురారం రైతు వేదికలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లోని ఉత్తమ రైతులను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్, మాధాధనలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, జానయ్య, అంబటి రాము, శ్యాం సుందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సతీష్ యాదవ్, భరత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు రవి నాయక్, నగిరి శ్రీనివాస్, మండల అధికారులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రాజవరం మేజర్ కు వరుసగా 18సార్లు సాగునీరు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే ఆదక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో ఖాజా అస్గర్‌ఆలీ, తహసీల్దార్ పాండు నాయక్, ఏవో జానకిరాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో పండుగలా వ్యవసాయం

● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



వేములపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : గత ప్రభుత్వాల హయాంలో దండగా అన్న వ్యవసాయం బీఆర్‌ఎస్ పాలనలో పండుగలా మారిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని ఆయా క్లస్టర్ల పరిధిలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ క్లస్టర్ ఆధ్వర్యంలో జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవానికి రైతులు భారీగా తరలివచ్చారు. క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండు, రాజీవ్‌చౌక్ మీదుగా ఎంపీడీఓ ఆఫీసులోని రైతువేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎడ్లబండ్లను ప్రత్యేకంగా అలంకరించి కాడెద్దులతో ప్రదర్శన చేశారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాలు తెలిసిన వాడిగా సీఎం కేసీఆర్ అన్నదాతలను కడుపులో పెట్టుకోని చూసుకుంటున్నాడని అలాంటి గులాబీ పార్టీకి అన్నదాతలు ఎప్పుడూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ, పీఏసీఎస్ ఛైర్మన్ బంటు శ్రీనివాస్, సంజీవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దామరచర్ల మండలంలో..

దామరచర్ల మండల కేంద్రంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, నాయకులు వీరకోటిరెడ్డి, ఎండీ.యూసుఫ్ పాల్గొన్నారు.

వేములపల్లి : రాష్ట్రంలోని రైతును రాజుగా చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ సభ నిర్వహించి ట్రాక్టర్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మజ్జిగపు పద్మ, ఎంపీటీసీ శ్రీరాంరెడ్డి, ఏవో రుషేంద్రమణి, మాలి శంకర్‌రెడ్డి, ఏఈవోలు నితిన్, సంతోష్, మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీను, భాస్కర్ రావు, కృపాకర్‌రావు, శంకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన గుడి మల్లమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. డిండి యువత చేయూత ఆధర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, రమేష్, శ్రీనువాసులు, మల్లేష్, లింగమయ్య, సైదులు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌రావు మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి : బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రాజీనేని వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్మణ్‌రావు మృతి చెందటం బాధాకరమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అ న్నారు. శనివారం మండల పరిధిలోని టి.గౌరారంలో నిర్వహించిన లక్ష్మణ్‌రావు దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ యన వెంట ఎంపీపీ సునీతా జనార్దన్ రావు, శ్రీనివాసరావు, టీవీఎస్‌రెడ్డి, గోపాల్‌రావు, బురాన్ పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి కొండభీమనపల్లి రైతువేదిక వరకు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు 90శాతం పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏడీఏ వీరప్ప, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుభాష్, టీవీఎన్ రెడ్డి, ఎంపీడీఓ శర్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

చందంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం చందంపేటలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఎమ్మెల్యే ఎడ్లబండిపై రైతు వేదిక వద్దకు చేరుకోగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, ఏడీఏ వీరప్ప, ఎంపీడీఓ రాములునాయక్, వీరారెడ్డి, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే నేరెడుగొమ్ము మండల కేంద్రంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజయోత్సవాలను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా ఈనెల 5న నిర్వహించే విద్యుత్ విజయోత్సవాలను జయప్రదం చేయాలని ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని మిర్యాలగూడ నియోజకవర్గ లోని మండలాలు అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, మిర్యాలగూడ రూరల్, మున్సిపాలిటీ కి చెందిన కార్యక్రమం మిర్యాలగూడలోని శ్రీమన్నారయణ ఫంక్షన్‌హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు త్రిపురారం , నిడమనూరు, హాలియా, పెద్దవూర, నాగార్జున సాగర్, మాడుగులపల్లికి సంబంధించిన కార్యక్రమాన్ని హాలియా ప ట్టణంలోని లక్ష్మీనరసింహా గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీ లు వేణుగోపాలరావు, జ్యోతికుమార్, రవీందర్‌రెడ్డి, రెవిన్యూ అధికారి జాన్, ఏఈ లు కిషన్‌లాల్, రవీందర్‌రెడ్డి, దాసయ్య, సత్యనారయణ, మారం శ్రీనివాస్, విజయ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సైదులు, బాబురావు, కృష్ణారెడ్డి, గోపికృష్ణ, జానయ్య తదితరులున్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి



పద్మశాలి సంఘం సభ్యత్వం అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పద్మశాలీలు తమ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. ప్రభాకర్‌రావు, కె. మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాచర్ల రామచందర్ రావు పిలుపునిచ్చారు. శనివారం కుండలబజారులోని మార్కెండేయ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోయారని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. ప్రతి పద్మశాలి రూ.10 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలన్నారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు నామని సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నల్లగొండ, మహబూబాద్ జిల్లాల అధ్యక్షులు పొట్టబత్తిని సత్యనారాయణ, వి. సాగర్, విద్యాశంకర్, యలగందుల రాజ, మిర్యాల చంద్రమౌళి, నియోజకవర్గ అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్‌రావు, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రవి, చిలుకూరి నరేష్, సీహెచ్ శ్రీనివాస్, సీహెచ్ రమేష్, టి. సత్యనారాయణ, పుల్లయ్య, మారం శ్రీనివాస్, టి. పద్మావతి, ఆర్.చంద్రకళ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



గుర్రంపోడు మండలం చామలోనిబావి గ్రామంలో బడిబాటను ప్రారంభిస్తున్న డీఈఓ బి. బిక్షపతి

గుర్రంపోడు : బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చాలని డీఈఓ బి.భిక్షపతి కోరారు. శనివారం మండలంలోని చామలోనిబావి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద అన్ని పాఠశాల్లో సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల రేణుశ్రీ రామలింగం, హెచ్‌ఎం కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు వి.మల్లికార్జున్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలం సత్యనారాయణ, శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు శాంత కుమారి, కనకమహాలక్ష్మీ, సునీత, పాషా, మోహన్, నెహ్రూ, మాధవి, నసీమున్నీసాబేగం పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఈదులగూడెం అంగన్‌వాడీ-1, 2 కేంద్రాలు శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బొందు పార్వతీ, సీహెచ్ రామానుంజమ్మ, ఎం. లలితమ్మ, ఆయాలు జి. లక్ష్మి, లక్ష్మి, తల్లులు బేగం, జ్యోతి, మల్లేశ్వరీ తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మంద సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే కొండమల్లేపల్లి పాత ఊరులోని 4వ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, చంద్రయ్య, కేవీటీ, నర్సింహులు, సీతారాం, హెచ్‌ఎంలు వాసికర్ల రమేశ్, క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకటేశం పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, అంగన్‌వాడీ సిబ్బంది రజిత, రోజా, జయమ్మ, శోభారాణి, శశికళ, ఏఎన్‌ఎం శైలజ పాల్గొన్నారు.

త్రిపురారం : మండలం వ్యాప్తంగా గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. చెన్నాయిపాలెం జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు అల్వాల్‌పాడ్ పంచాయతీలో విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గోపి, సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, మక్ల నాయక్, నర్సింహ స్వామి, దశరథ నాయక్, పాల్గొన్నారు.

హాలియా : ప్రొఫెసర్ జయశంక్ బడిబాట కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బడుల్లో ప్రారంభించారు. అనుముల మండలంలోని చింతగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేమారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ పాషా, వెంకటయ్య, సత్తయ్య, వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య పాల్గొన్నారు.

చందంపేట : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరుతూ శనివారం మండలంలోని హంక్యతండా, నేరుట్లతండా, రేకుల గడ్డ, చందంపేట, చింత్రియాల గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పించే వసతులపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, చంద్రకళ, రాధ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శిల్గాపురం ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిల్గాపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సైదయ్య, నోవ, మధు, శివప్రసాద్, శశిధర్‌రెడ్డి, రాహెల్ కుమారి, పార్వతమ్మ, సునిత పాల్గొన్నారు.